క్లుప్తంగా

ధ్వంసమైన కాల్వ పరిశీలన



గార్ల: గార్ల సమీపంలోని పూమ్యాతండా రోడ్డులో పంట కాల్వను ధ్వంసం చేసిన రైతుపై ఇరిగేషన్ డీఈ కృష్ణ ఫైర్ అయ్యారు. సోమవారం ధ్వంసం చేసిన పంట కాల్వను ఆయన పరిశీలించారు. కాకతీయుల కాలం నుంచి ఉన్న పంట కాల్వ ఆనకట్ట, డ్రాప్‌ను శాఖ అనుమతి లేకుండా ఎలా ధ్వంసం చేస్తావని రైతుపై డీఈ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయమని ఏఈ వంశీని డీఈ ఆదేశించారు. కార్యక్రమంలో రైతులు శ్రీనుగౌడ్, సుధాకర్, మురళీ, అయిలయ్య, సుందర్, రావూజీ పాల్గొన్నారు.

గోవులను తరలిస్తున్న వారిపై చర్య తీసుకోవాలి



మహబూబాబాద్: గోవులను అక్రమంగా తరలిస్తున్న వారిపై చర్య తీసుకోవాలని హిందూ సమాజ్, బీజేపీ నాయకురాలు దార ఇందు భారతి డిమాండ్ చేశారు. హిందూ సమాజ్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ లెనిన వత్సల్ టోప్పోకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మురళీ, బద్రి, ప్రేమ్‌సాగర్, శ్రీను, సాయి, ప్రశాంత్, వినయ్, సంపత్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో చేర్పించాలి



గూడూరు: ప్రతీ తల్లి పిల్లల్ని చదువుకోవాలని చెబుతూ అంగన్‌వాడీ కేంద్రంలో చేర్చాలని సూపర్‌వైజర్ అనిత, టీచర్ భారతి అన్నారు. మండలంలోని జగన్నాయకులగూడెంలో సోమవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో గ్రామ వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.
దోర్నకల్: మండలంలోని పెరుమాళ్లసంకీస గ్రామంలో సోమవారం అమ్మమాట.. అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీత, స్వప్న, ధనలక్ష్మి, స్థానికులు పాల్గొన్నారు.

రిటర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలి



మరిపెడ/తొర్రూరు: అంగన్‌వాడీల రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మరిపెడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.

క్రీడలతో బంగారు భవిష్యత్



కేసముద్రం: ప్రతి ఒక్క విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్ ఉంటుందని జాతీయ వాలీబాల్ జట్టు మాజీ కెప్టెన్ కన్న వెంకటనారాయణ అన్నారు. ఇనుగుర్తి మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో వేసవికాల వాలీబాల్ శిక్షణ కార్యక్రమం సోమవారం ముగిసింది. అనంతరం క్రీడాకారులకు జెర్సీలను అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు బొబ్బిలి మల్లారెడ్డి, సట్ల భిక్షపతి, కన్న సాంబయ్య, నాగయ్య, దేవేందర్ పాల్గొన్నారు.

కబడ్డీ పోటీల్లో ప్రతిభ



దోర్నకల్: గోవాలో జరిగిన జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో డోర్నకల్ మండలం చాప్లాతండాకు చెందిన దారావత్ మల్చూర్ ప్రతిభ కనబర్చాడు. గోవాలో జరిగిన 18వ నేషనల్ యూత్ గేమ్స్ చాంపియన్‌షిప్–2024 టోర్నమెంట్ కబడ్డీ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. ఫైనల్‌లో తమిళనాడు జట్టుపై తెలంగాణ జట్టు ఓడి వెండి పతకం సాధించింది. మల్చూర్ ఆల్‌రౌండర్ ప్రతిభ కనబర్చడంతో స్థానికులు అభినందించారు.

జయప్రదం చేయండి

బయ్యారం: ఈనెల 18 న కురవిలో నిర్వహించనున్న సీపీఐ జిల్లా జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి సారిక శ్రీను, పద్మ, నాయకులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని రక్షించాలి



మహబూబాబాద్ రూరల్: కంబాలపల్లిలో మొక్క నాటుతున్న విద్యార్థినులు



మహబూబాబాద్ అర్బన్: మొక్క నాటుతున్న వైస్ చైర్మన్



దోర్నకల్: మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

మహబూబాబాద్ రూరల్: వనమహోత్సవం సందర్భంగా మండలంలోని కంబాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థినులు మొక్కలు నాటి నామకరణం చేశారు. 'సేవ్ ద ట్రీస్ సేవ్ ద లైఫ్స్' అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎస్.రమేష్ బాబు, ఉపాధ్యాయులు విష్ణువర్ధన్, ఉప్పలయ్య, సోహన్, శ్రీనివాసరావు, తిరుపతి, సతీష్ కుమార్ పాల్గొన్నారు.
కురవి: ప్రతి విద్యార్థి మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని సూదనపల్లి ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం ధరావత్ వెంకన్న అన్నారు. సోమవారం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రదీప్‌కుమార్, అంజాద్ పాషా, బాలరాజు, సారంగం పాల్గొన్నారు.
మహబూబాబాద్ అర్బన్: మున్సిపాలిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం వనమహోత్సవ కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న హాజరై విద్యార్థులతో మొక్కలు నాటారు. కార్యక్రమంలో హెచ్ఎం భూక్య సిరి నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
దోర్నకల్: సీరోలు మండలం మన్నెగూడెం ప్రభుత్వ పాఠశాలలో సోమవారం వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటారు. కార్యక్రమంలో హెచ్ఎం విత్తనాల సుధాకర్, ఉపాధ్యాయులు ఇందిరారాణి, హచ్చా, ప్రశాంతి, విక్టోరియ, లక్ష్మినర్సయ్య, విజయలక్ష్మి, మాధవి పాల్గొన్నారు.

కాల్వల్లో పూడికతీత పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కనకయ్య

గార్ల: గార్ల పెద్దచెరువు పంట కాల్వల్లో పూడికతీత పనులను సోమవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతుల శ్రేయస్సును కాంక్షించి తన ఎమ్మెల్యే కోటా సీడీఎఫ్ నిధుల నుంచి గార్ల పెద్దచెరువు కింద గల సంగళ్లతూము, చింత ముత్తిగాని తూము, మైస్ తూము కింద గల పంట కాల్వల్లో పూడికతీత పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. పెద్దచెరువు కింద ఊరుమీది కాల్వ, ఉసిరికపంపు కాల్వ, బోదెపంపు కాల్వలను ఓ రైతు ధ్వంసం చేశాడని ఎమ్మెల్యేకు విన్నవించారు. కాల్వ పనులు యథావిధంగా నిర్మాణం చేపట్టాలని తహసీల్దార్, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ఎంపీపీ బట్టు నాగరాజు, పార్టీ మండల అధ్యక్షుడు దనియాకుల రామారావు, వెంకట్‌రెడ్డి, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, సాయన్న, భిక్షం పాల్గొన్నారు.

పూర్తిస్థాయి వైద్యులను నియమించాలి



సూపరింటెండెంట్‌కు వినతిపత్రం ఇస్తున్న మహిళలు

గార్ల: గార్ల సీహెచ్‌సీ ఆస్పత్రిలో పూర్తిస్థాయి వైద్యులను నియమించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఐద్వా సంఘం ఆధ్వర్యంలో మహిళలు సీహెచ్‌సీ ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షలను ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవిత ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏజెన్సీ మండలమైన గార్లలో రూ.5కోట్లు వెచ్చించి నాటి ప్రభుత్వం 30 పడకల ఆస్పత్రిని నిర్మించిందన్నారు. కాని ఆస్పత్రిలో పూర్తిస్థాయి వైద్యులను నియమించకపోవడంతో మండల ప్రజలకు వైద్యం అందని ద్రాక్షగానే మిగిలిందని పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న జిల్లా ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ భూక్యా వెంకట్రాములు గార్ల ఆస్పత్రిలో నిరాహార దీక్ష చేస్తున్న శిబిరాన్ని సందర్శించి మహిళలతో మాట్లాడారు. త్వరలో కొత్త రిక్రూట్‌మెంట్ ద్వారా వైద్యులను నియమిస్తామన్నారు. అనంతరం ఆయనకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ దీక్షలో అలువాల సత్యవతి, నాగమణి, మౌనిక, రమ, సుజాత, పద్మ, అనూష, కమల, వసంత, జ్యోతి, కోమల, వాణి, తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను బీసీ 'ఏ'లో చేర్చాలి



కేసముద్రం: డీటీకి వినతిపత్రం ఇస్తున్న సంఘం నాయకులు

కేసముద్రం: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ముదిరాజ్‌లను బీసీ–డీ నుంచి బీసీ–ఏలో చేర్చాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించి, అనంతరం డీటీకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్, జిల్లా చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్, జిల్లా కార్యదర్శి సూరయ్య, మండల అధ్యక్షుడు పిచ్చయ్య, వెంకన్న పాల్గొన్నారు.
దంతాలపల్లి: ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏలో చేర్చాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు చిల్ల సహదేవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ కూడలి నుంచి తహసీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తసీల్దార్ శ్రీనివాస్‌రావుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి దుండి వెంకటేశ్వర్లు, కన్వీనర్ పంజా వెంకన్న, రామకృష్ణ, నరేష్, వెంకన్న, సైదులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్: పెన్షనర్ల అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని టీజీ పీజేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరయ్య డిమాండ్ చేశాడు. తెలంగాణ ప్రభుత్వ పెన్షన్‌దారుల సంయుక్త కార్యాచరణ సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వీరయ్య మాట్లాడుతూ.. ఈనెల 30న ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న పెన్షనర్ల మౌన దీక్షను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వెంటకయ్య, రాములు, సురేందర్, పాపయ్య పాల్గొన్నారు.

గుట్కా ప్యాకెట్ల పట్టివేత

దోర్నకల్: మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో నాగుబండి ఉపేందర్‌రావుకు చెందిన కిరాణ దుకాణంలో తనిఖీలు నిర్వహించగా రూ.15,050 విలువైన వివిధ రకాల గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తిరుపతి సోమవారం తెలిపారు. ఉపేందర్‌రావును విచారించగా మహబూబాబాద్‌కు చెందిన దేవతి తేజరాం వద్ద కొనుగోలు చేసినట్లు తెలిపాడు. ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

పీరీల సందడి

దోర్నకల్: మండలంలోని కన్నెగుండ్ల గ్రామంలో పీరీల పండుగను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో అశ్రుఖానా, అగ్నిగుండాలను ఏర్పాటు చేసి సోమవారం పీరీలను ఊరేగించారు.

పది మంది విద్యార్థులకు ముగ్గురు టీచర్లు

- రిజిస్టర్‌లో 23మంది నమోదు
- 11 మంది మధ్యాహ్న భోజనం తీసుకున్నట్లు ఆన్‌లైన్



భోజనం చేస్తున్న విద్యార్థులు

కురవి: ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం ద్వారా మారుమూల గిరిజన తండాల్లోని ప్రాథమిక పాఠశాలల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. రికార్డుల్లో ఒక విధంగా... హాజరయ్యేది మరో విధంగా.. మధ్యాహ్న భోజనం చేసేది మరో రకంగా ఆన్‌లైన్ చేస్తున్న సంఘటనలు వెలుగు చూస్తున్నాయి.. మండలంలోని బలపాల శివారు లింగ్యా తండా గ్రామంలోని డీఎస్‌టీ ప్రాథమిక పాఠశాలను సోమవారం 'సాక్షి' విజిట్ చేసిన సమయంలో పది మంది విద్యార్థులు, ఇద్దరు టీచర్లు ఉన్నారు. హాజరు రిజిస్టర్లలో ఐదు తరగతులకు 23మంది విద్యార్థులున్నట్లు ఆన్‌లైన్‌లో ఎన్‌రోల్ అయినట్లు నమోదు చేయగా 11 మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసినట్లు ఆన్‌లైన్ చేశారు. మండలంలోని అనేక పాఠశాలల్లో విద్యార్థులు ఎక్కువగా ఉన్న స్కూల్స్‌కు అధికంగా ఉన్న టీచర్ల స్కూల్ నుంచి డిప్యూటేషన్‌పై పంపించి పాఠశాలలను గాడిలో పెటాల్సి ఉంది. మధ్యాహ్న భోజన నిర్వాహకులు మెనూ పాటించడం లేదు. సంబంధిత అధికారులు తనిఖీలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

సమయపాలన పాటించని అధికారులు



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సంఘం నాయకులు

మహబూబాబాద్: సమయపాలన పాటించని అధికారులపై చర్య తీసుకోవాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ బీమా నాయక్ డిమాండ్ చేశాడు. లంబాడీ హక్కుల పోరాట సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఈసందర్భంగా బీమానాయక్ మాట్లాడుతూ.. అధికారులు స్థానికంగా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. చాలా మంది వరంగల్ నుంచి ఉదయం ఇంటర్ సిటి రైలుకు వస్తున్నారని, వారు కార్యాలయాలకు వచ్చే సరికి మధ్యాహ్నం 12 అవుతుందన్నారు. మధ్యాహ్నం 3గంటలకే తిరిగి వెళ్లి పోతున్నారని తెలిపారు. ప్రజలు సంబంధిత కార్యాలయాల చుట్టు తిరిగినా అధికారులు లేక, పనులు కాక నిరాశతో ఇంటికి వెళ్లిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విష్ణు, శ్రీనివాస్, చంద్రశేఖర్, రాందాస్, మంగిలాల్, ప్రవీణ్, బాలు, శివవర్మ, తదితరులు పాల్గొన్నారు.

టీ షర్టులు, టై, బెల్టుల పంపిణీ



కేసముద్రం: టీ షర్టులు అందజేస్తున్న హెచ్ఎం

కేసముద్రం: మండలంలోని కల్వల గ్రామ ప్రాథమిక పాఠశాలలోని 80 మంది విద్యార్థులకు సోమవారం పాఠశాల హెచ్ఎం కళ్లెం వీరారెడ్డి రూ.40వేల విలువైన టీ షర్టులను, టై బెల్టులు, ఐడీ కార్డులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం బండారు నరేందర్, చైర్‌పర్సన్ మౌనిక, ఉపాధ్యాయులు యాదగిరి, గోపి, సుమలత, స్వరూప, హరికృష్ణ, కృష్ణ, శ్రీదేవి, మోహనకృష్ణ పాల్గొన్నారు.
మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని స్పెషల్ యూపీ ఎస్‌పీఎస్ పాఠశాలలో శ్రీవాసవి సేవా ట్రస్ట్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు రూ.10,500 విలువ టై, బెల్టులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, తల్లాడ విజయ్ కుమార్, శరత్, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ఇన్‌స్టిట్యూట్‌ను అభివృద్ధి చేయాలి



ప్రేమ్‌కుమార్‌తో మాట్లాడుతున్న నాయకులు

దోర్నకల్: డోర్నకల్ రైల్వే జంక్షన్ పరిధిలోని రైల్వే ఇన్‌స్టిట్యూట్‌ను అభివృద్ధి చేయాలని రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు కోరారు. సోమవారం డోర్నకల్ రైల్వే జంక్షన్‌లో పర్యటించిన సికింద్రాబాద్ డివిజనల్ సీనియర్ డీపీఓ ప్రేమ్‌కుమార్‌ను యూనియన్ డోర్నకల్ బ్రాంచ్ సెక్రెటరీ అంజియాదవ్, చైర్మన్ చరణ్‌నాయక్ కలిసి ఇనిస్టిట్యూట్‌ను అభివృద్ధి చేయాలని కోరారు. ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలని, అన్నిరకాల ఆట వస్తువులు అందుబాటులో ఉంచాలన్నారు. కాలనీలో పార్కు, అదనపు రైల్వే క్వార్టర్లను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రమేష్‌నాయక్, శ్రీనివాస్, స్వామి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

నిందితుడిని శిక్షించాలని రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న మృతుడి కుటుంబ సభ్యులు

కేసముద్రం: కేసముద్రంవిలేజ్‌లోని చైతన్యనగర్‌కి చెందిన జిలుకర నాగరాజు అనే వ్యక్తిని హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలంటూ సోమవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఎదుట ప్రధాన రహదారిపై మృతుడి తల్లి, కుటుంబ సభ్యులు, బంధువులు రాస్తారోకో చేపట్టారు. ఈమేరకు ఎస్సై వంశీధర్ ఆందోళనకారులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికి వారు శాంతించలేదు. దీంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఈక్రమంలో సంఘటన స్థలానికి రూరల్ సీఐ సర్వయ్య చేరుకుని, ఎలాగైనా న్యాయం జరిగేలా చూస్తామని ఆందోళనకారులకు నచ్చజెప్పారు. దీంతో వారు ఆందోళనకారులు శాంతించి రాస్తారోకోను విరమించారు.

కమ్యూనిస్టులతోనే ప్రజా సమస్యల పరిష్కారం

తొర్రూరు: కమ్యూనిస్టులతోనే ప్రజా సమస్యల పరిష్కారం సాధ్యమని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ్‌సారథి అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలో సీపీఐ నిర్మాణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావుతో కలిసి విజయ్‌సారథి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు ఓమ భిక్షపతి, నరసింహారెడ్డి, ఓమ భిక్షపతి పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

గూడూరు: పరిసర ప్రాంతాలతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ప్రతీ శుక్రవారం డ్రైడేగా నిల్వ నీటిని పారబోయాలని డాక్టర్ యమున అన్నారు. మండలంలోని చిన్న ఎల్లాపురం, చిర్రకుంటతండాలలో సోమవారం అయోధ్యపురం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు దేవేందర్, శ్రీమన్నారాయణ, కోమత, లోక్యానాయక్, సర్దార్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

రాష్ట్ర సహాయ కార్యదర్శిగా వీరబాబు



మరిపెడ రూరల్: యుఎస్ఎఫ్ఐ (భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్) తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా మండలంలోని బుర్హాన్‌పురం గ్రామానికి చెందిన పెద్దబోయిన వీరబాబు నియామకం అయ్యాడు.

సదస్సును జయప్రదం చేయండి

నెల్లికుదురు/నెహ్రూసెంటర్: ఈనెల 19వ తేదీన యాదాద్రి భువనగిరి జిల్లాలో జరగనున్న ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని సంఘం జాతీయ కార్యదర్శి కోండ్ర ఎల్లయ్యమాదిగ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ఎంఆర్‌పీఎస్ కాలనీలో సంఘం జిల్లా ముఖ్యకార్యకర్తల సమావేశం సోమవారం నిర్వహించారు. సమావేశంలో ఉపేందర్, బాబు, రాధా, సుధా, సందీప్, బాలకృష్ణ, సమ్మయ్య పాల్గొన్నారు.

కొత్త రుణాలు ఇవ్వాలి

గార్ల: ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వెంటనే రుణమాఫీ చేసి, కొత్త రుణాలు ఇప్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని మద్దివంచ గ్రామంలో జరిగిన పార్టీ నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. జంపాల వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకుడు కట్టెబోయిన శ్రీనివాసరావు, రాగం రమేష్, సారిక శ్రీను పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకున్న వారికి పింఛన్ ఇవ్వాలి

కేసముద్రం: మూడేళ్ల క్రితం దరఖాస్తులు చేసుకున్న ఒంటరి మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ ఇవ్వాలని సీఐటీయూ మండల కార్యదర్శి జల్లె జయరాజ్ సోమవారం డిమాండ్ చేశాడు. కార్యక్రమంలో శారద, రుక్మిణి, కవిత, మమత, సోమలక్ష్మీ, ఉపేంద్ర పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

నెల్లికుదురు: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అనేక హామీలను అమలు చేసే వరకు పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. ఈనెల 22న మండల కేంద్రాలల్లో, 29న జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ముందు నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు అనిల్, మల్లయ్య, వెంకన్న, రాములు, సైదులు, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

సదస్సును జయప్రదం చేయాలి

బయ్యారం: సీతారామ ప్రాజెక్టు నీటిని ముందుగా ప్రకటించిన డిజైన్ ప్రకారం ఏజెన్సీ మండలాలకు ఇవ్వాలని కోరుతూ నేడు ఇల్లెందులో రెండు న్యూడెమోక్రసీల ఆధ్వర్యంలో నిర్వహించే సదస్సును జయప్రదం చేయాలని పార్టీ సబ్ డివిజన్ కార్యదర్శి మోకాళ్ల మురళీకృష్ణ సోమవారం పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు నాగేశ్వరరావు, యుగంధర్, రమేష్, ఐలయ్య, మహేష్, రాకేష్, శేషు, స్వామి పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం



మహబూబాబాద్ రూరల్: మండలంలోని మాధవాపురం జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేసి పదోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయులు దుర్గయ్య, నాగరాణి, బదిలీపై వెళ్లిన ప్రవీణ్ కుమార్, రాజేందర్‌ను ఉపాధ్యాయ బృందం సోమవారం సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం సంకా బద్రినారాయణ, ఉపాధ్యాయులు స్నేహలత, నాగయ్య, రమాదేవి, సుజాత, సౌభాగ్య, వీరన్న, చంద్రశేఖర్, పీఎస్ హెచ్ఎం వెంకన్న పాల్గొన్నారు.
దంతాలపల్లి: మండలంలోని కమ్మరికుంట్ల ప్రభుత్వ పాఠశాలలో సోమవారం బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు శ్రీనువాస్, రాములు, మధులను సన్మానించారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎంలు వేణుమాధవరెడ్డి, చంద్రమౌళి, విద్యార్థులు పాల్గొన్నారు.
కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో బదిలీ, పదోన్నతిపై వెళ్తున్న ఉపాధ్యాయులు కుమారస్వామి, కొమ్ము రాజేందర్, శిరీషలను సోమవారం సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం రూపారాణి, దికొండ వెంకన్న, వద్దిరాజు దేవేందర్, దార్ల రామ్మూర్తి పాల్గొన్నారు.

ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలి

నెహ్రూసెంటర్: కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు బానోత్ శంకర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సంఘం భవన్‌లో సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అంజద్, బాబురావు, పాషా, షబ్బీర్, వెంకన్న, రమేష్ పాల్గొన్నారు.

ఉద్యమకారులపై కేసులు ఎత్తివేయాలి

నెహ్రూసెంటర్: రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉద్యమకారులు, వామపక్ష నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ప్రభుత్వం ఎత్తివేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ డిమాండ్ చేశారు. ఉద్యమ కేసులో భాగంగా సోమవారం కోర్టుకు హాజరయ్యారు. అనంతరం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో మాట్లాడారు. కార్యక్రమంలో రేషపల్లి నవీన్, శివాజీ, సురేందర్, వెంకన్న, బాలు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు

నర్సింహులపేట: విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఇన్‌చార్జ్ ఎంఈఓ రాములు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం పరిసరాలను పరిశీలించారు. సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. హెచ్ఎం స్వప్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత



దోర్నకల్: మండలంలోని తొడేళ్లగూడెం గ్రామానికి చెందిన చొడబోయిన లవయ్య కొద్ది రోజుల క్రితం మృతి చెందాడు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో తన పేరున లవయ్య బీమా చేయించాడు. మంజూరైన బీమా చెక్కును రూ.6,23,250లను సోమవారం రీజనల్ మేనేజర్ అట్ల సురేష్ బాధిత కుటుంబానికి అందజేశాడు.

త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం

మహబూబాబాద్ రూరల్: వచ్చే గురుపౌర్ణమిని పురస్కరించుకుని మండలంలోని రెడ్యాల గ్రామంలో త్రైత సిద్ధాంతం, ప్రబోధ సేవాసమితి, ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సోమవారం త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం నిర్వహించారు.

నాసిరకం వర్మి కంపోస్టు విక్రయం..!

కురవి: నాసిరకం వర్మి కంపోస్టు (సేంద్రియ ఎరువులు) బ్యాగులను అమ్ముతున్న వ్యాపారులను గ్రామస్తులు నిలదీసిన సంఘటన మండలంలోని నేరడ శివారు చీమ్లా తండా గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. వివరాలు.. బయ్యారం మండలానికి చెందిన కొందరు వ్యాపారులు బొలేరో వాహనంలో వర్మీ కంపోస్టు బ్యాగులను గ్రామంలో పలువురు రైతులకు విక్రయించారు. రైతులు భూక్య భద్రు, భీమా, శిరి, దస్రు, సాగర్ వర్మి కంపోస్టు నాణ్యమైనవేనా? అని వారిని ప్రశ్నించారు. వారు సరైన సమాధానం చెప్పకపోవడంతో నిలదీశారు. దీంతో రైతులకు డబ్బులను వాపసు ఇచ్చారు. వెంటనే తండా నుంచి లోడుతో వెళ్లిపోయారు. రైతులు అక్కడే ఉన్న ఇద్దరు వ్యక్తులను పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. ఇదే విషయమై ఏఓ మంజుఖాన్‌ను వివరణ కోరగా మంగళవారం పూర్తి వివరాలు తీసుకుంటానని చెప్పారు. కాగా కురవి ఎస్సై బైరు గోపిని వివరణ కోరగా చీమ్లా తండాలో జరిగిన సంఘటనలో ఇద్దరు వ్యక్తులను తండాకు చెందిన వ్యక్తులు అప్పగించారని తెలిపారు.